నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
గురువారం | మే 16, 2024 | www.navatelangana.com

ఎరువులు, విత్తనాలు అమ్మితే రసీదు తప్పనిసరి



నవతెలంగాణ - తిమ్మాజిపేట

రైతులకు ఎరువులు, మందులు, విత్తనాలు అమ్మితే రసీదు ఇవ్వడం తప్పనిసరి అని మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్ అన్నారు. తిమ్మాజిపేట మండల కేంద్రంలో ఉన్న ఎరువులు మందుల దుకాణాలను బుధవారం అయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈపాస్ మిషన్ ద్వారానే అమ్మకాలు కొనసాగాలని సూచించారు. క్రిమి సంహారక మందుల అమ్మకాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి దుకాణపు యజమానికి పలు సూచనలు, సలహాలు చేశారు. దుకాణంలో నిల్వ ఉన్న రైతులకు అమ్మిన ఎరువుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్‌లో నమోదు చేయాలన్నారు. నిషేధిత మందులు విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

గ్రూప్-1 గ్రాండ్ టెస్టుల నిర్వహణ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

టీ.ఎస్.పీ.ఎస్.సీ గ్రూప్-1 (ప్రిలిమ్స్) , యూపీఎస్‌సీ సివిల్స్ (ప్రిలిమ్స్) అభ్యర్థులకు ఆఫ్ లైన్ గ్రాండ్ టెస్ట్ లను నిర్వహిస్తున్నట్లు జిల్లా బీ.సీ. స్టడీ సర్కిల్ డైరెక్టర్ టీ. ప్రవీణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టీ.ఎస్.పీ.ఎస్.సీ గ్రూప్-1 (ప్రిలిమ్స్) ఆఫ్ లైన్ గ్రాండ్ టెస్ట్ లను బి.సి. స్టడీ సర్కిల్, జోగులాంబ గద్వాల నందు ఈ నెల 18, 20,22,24,25,27,29,31 , జూన్ 1,3 తేదీలలో నిర్వహిస్తామన్నారు. అలాగే యూపీఎస్సీ సివిల్స్ (ప్రిలిమ్స్)-2024 గ్రాండ్ టెస్ట్ లను బీ.సీ. స్టడీ సర్కిల్ సైదాబాద్, హైదరాబాద్‌లో ఈ నెల 23,26,28,30, జూన్ 2,4,6,8,10,12 తేదీలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పైన తెలిపిన గ్రాండ్ టెస్ట్ లకు అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు బీ.సీ.స్టడీ సర్కిల్ వెబ్ సైట్ www. tsbcstudy circle.cgg.gov.in ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు ఫోన్.08546-293022, 99085 60268 (లేదా) మొదటి రైల్వే గేట్ దగ్గర గల టీటీఎన్ బిల్డింగ్‌లో బీ.సీ స్టడీ సర్కిల్ కార్యాలయం, గద్వాల ఆఫీసు వేళలలో సంప్రదించాలని కోరారు.

ఉపాధి కూలీకి ..
మెరుగైన వైద్యం అందించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మోహన్



నవతెలంగాణ - మహబూగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉపాధి హామీ పనిచేస్తుండగా కాలుపై గడ్డపారపడి తీవ్రంగా గాయపడ్డఉపాధి హామీ కూలీ సంగీత కుమెరుగైన వైద్యం అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి లు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సంగీతను వారు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్ నగర్ మండల్ కోడూరు గ్రామానికి చెందిన సంగీత.అనే ఉపాధి కూలీ మంగళవారం ఉపాధి పనులు చేస్తుండగా గడ్డపార ఆమె కాలు పాదంపై పడి పాదంలోని రెండు నరాలు తెగిపోయాయన్నారు. ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని చికిత్స కాలం మొత్తంరోజు కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో కూలీలకు ప్రథమ చికిత్స నిమిత్తం ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వైద్యశాఖ అధికారులతో మాట్లాడి ఉపాధి కూలీలందరికీ ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ , భగవంతు తదితరులు పాల్గొన్నారు.

ఓటింగ్ సమయంలో..
మారిన రాజకీయ సమీకరణలు

- పాలమూరులో ఏం జరిగింది..?
- బీఆర్ఎస్ ఎందుకు వెనకబడింది
- డిపాజిట్ రాని బీజేపీకి మొదటి స్థానంలోకి..
- మొదటి నుంచి వచ్చిన అనుమానమే నిజమైంది
- గట్టిపోటి నాగర్‌కర్నూల్‌లో కాంగ్రెస్ , పాలమూరులో బీజేపీ



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో పాలమూరులో ఏం జరిగింది. మూడో స్థానంలో ఉన్న బీజేపీ గెలుపు స్థాయికి ఎలా వచ్చింది.. ఎన్నికలు వారం రోజులు ఉండగా బీఆర్ఎస్ అస్త్రసన్యాసం ఎందుకు చేసింది. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లాంటి మాజీ ఐపీఎస్‌లు బీఆర్ఎస్ ఉచ్చులో ఎలా చిక్కారు. ఈ ప్రశ్నలన్నింటికీ ఒకే ఒక జవాబు బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు సార్వత్రిక ఎన్నికల్లో ఒక అవగహనకు వచ్చాయని రుజువైంది. మొదటి నుంచి త్రిముఖ పోటీ అని రాజ కీయ విశ్లేషకులు బావించారు. అనుకోకుండా బీజేపీ తన జూలు విదిలించింది. బీజేపీ ,బీఆర్ఎస్ కుదుర్చుకున్న ఒప్పందం వల్లనే బీఆర్ఎస్ రహస్యంగా బీజేపీకి మద్దతు ఇచ్చిందన్న విమర్శలు వస్తున్నాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రెండు పార్లమెంటు నియోజకవర్గాలు ఉన్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత మహబూబ్‌నగర్‌లో బీజేపీ మూడో స్థానంలో ఉంది. కాంగ్రెస్ ప్రారంభం నుంచి మొదటి స్థానంలోనే దూసుకుపోయింది. ఇక్కడ బీఆర్ఎస్, బీజేపీ కుదుర్చుకున్న ఒప్పందంలో బాగంగా బీఆర్ఎస్ నుంచి ఎటువంటి ప్రజాదరణ లేని మన్నె శ్రీనివాస్‌రెడ్డికి ఎంపీగా అవకాశం ఇచ్చారు. ఇక్కడి నుంచి మాజీ ఎమ్మె ల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పోటీ పడినా... తిరిగి మన్నె శ్రీనివాస్‌రెడ్డికే అవకాశం ఇచ్చారు. బీజేపీ నుంచి డీకే అరుణను నిలబె ట్టారు. కావాలనే చరిష్మా లేని నాయకుడికి ఇచ్చి బీజేపీ గెలుపు కోసం సమకరించారనే విమర్శలు లేకపోలేదు. కాంగ్రెస్ నుంచి చల్లా వంశీచంద్‌రెడ్డి బరిలో ఉండి మొదటి నుంచి ప్రచా రంలో ఉన్నారు. బీఆర్ఎస్ , బీజేపీ ఒప్పందంతో బీఆర్ఎస్ వారు బీజేపీకి రహస్య ఒప్పందం కుదుర్చుకున్నారు. దీంతో ఎన్నికలకు వారం రోజులు ముందు బీఆర్ఎస్ అస్త్రసన్యాసం చేసి బీజేపీ గెలుపుకోసం సహకరించిందనే విమర్శలున్నాయి. మాజీ ఎమ్మెల్యేలు , కార్యకర్తలు సైతం మనస్ఫూర్తిగా బీఆర్ఎస్ గెలుపుకోసం కృషి చేయలేదని.. ప్రచారం చేయ కపోగా బీజేపీకి ఓటేయాలని రహస్యంగా చెప్పినట్లుగా తెలు స్తోంది. ఎన్ని కుట్రలు చేసినా.. లౌకిక ప్రజాస్వామిక శక్తులు అంతా ఒకటై చల్లా వంశీచంద్‌రెడ్డి గెలవాలని మన స్ఫూ ర్తిగా కోరుకుంటున్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియో జకవర్గ పరిధిలో సైతం బీఆర్ఎస్ మోడోస్థానానికి పరిమి తం చేశారు. ఇక్కడి నుంచి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బీఆర్ ఎస్ నుంచి బరిలో నిలిచారు. ఐపీఎస్ స్థాయి నుంచి వచ్చిన వక్తిని గెలిపించాల్సిన క్యాడర్ బీజేపీ వైపు చూసింది తప్పా బీఆర్ఎస్ గెలుపుకోసం కృషి చేయలేదనే విమర్శలు ఉన్నాయి. కాంగ్రెస్ నుంచి మాజీ ఎంపీ మల్లు రవి నిల బడ్డారు. ఈయనమొదటి నుంచి ప్రచారంలో దూసుక పో తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది చేతులు ఎత్తేసిన బీ ఆర్ఎస్ కార్యకర్తలు బీజేపీ గెలుపు కోసం కృషి చేసినట్లుగా ప్రచారం జరుగుతోంది. గ్రామీణ స్థాయిలో బీఆర్ఎస్‌కు మంచి ఓటు బ్యాంకు ఉన్నా..ఉనికిని కాపాడుకో లేకపో యింది.

బీఆర్ ఎస్ జాతీయ నాయకుల నుంచి వచ్చిన ఆదేశాల మేరోకు.. ఇక్కడ బీజేపీ గెలపుకోసం బీఆర్ ఎస్ శ్రేణులు కృషి చేశా రనే విమర్శలు వస్తున్నాయి. ఇక్కడి నుంచి బీజేపీ తరుపున పోటీలో ఉన్న పోతుగంటి భరత్ ప్రసాద్ రెండో స్థానానికి ఎగబాకారు. ఇదంత బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల చలువవల్లనే జరిగిందనే ప్రచారం జరుగుతోంది.

ఊబకాయ వ్యాధి మూలాలు..
పరిశోధన అంశంపై అంతర్జాతీయ సదస్సు

- సుశ్రుత ప్రజా వైద్యశాల వైద్యురాలు డాక్టర్ ప్రతిభ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



ఈ నెల 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఆసియన్ ఓసియా ఆఫ్ గైనకాలజిస్ట్ ఫెడరేషన్ కొరియన్ ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తంగా ఊబకాయ వ్యాధి మూలాలు, పరిశోధన అంశంపై అంతర్జాతీయ సదస్సు కొరియా దేశంలోని బోర్గన్ నగరంలో జరుగు తున్నట్లు జిల్లా కేంద్రంలోని సుశ్రుత ప్రజా వైద్యశాల వైద్యురాలు డాక్టర్ ప్రతిభ తెలిపారు. బుధవారం ఆమె ఆసుపత్రిలో విలేకరులతో మాట్లాడుతూ సమాజంలో వయసుతో సంబంధం లేకుండా అందరిలో వస్తున్న ఊబకాయ వ్యాధి మూలాలను కనుక్కునే అంశంపై ప్రపంచ ఆరోగ్య వేదికపై జిల్లా కేంద్రంలోని సుశ్రుత ప్రజా వైద్యశాల వైద్యురాలు డాక్టర్ ప్రతిభ ప్రసంగించనున్నట్లు పేర్కొన్నారు. భారతదేశం నుంచి మహిళల్లో వస్తున్న ఊబకాయ వ్యాధి పై నాలుగు నెలల పాటు అధ్యయనం చేసి 3 మహిళా డాక్టర్లకు ఆ వేదికపై సందేశం ఇచ్చే అవకాశం వచ్చిందన్నారు. బొంబాయి ఢిల్లీ మహబూబ్‌నగర్ నుంచి నేను వెళ్తున్నానని తెలిపారు. 18వ తేదీన ఆ వేదికపై ఊబకాయ వ్యాధి మహిళల్లో ఎలా వస్తుంది దానికి మూలమైన అంశాన్ని గుర్తించి మందులు లేకుండా శాశ్వత పరిష్కారం చేసే అంశంపై వివరిస్తున్నట్లు వెల్లడించారు. మహిళలు చిన్న వయసులో నెలవారి రావడంలో చాలామందికి ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. గత30 సంవత్సరాలుగా మనం నిత్యం తీసుకునే ఆహారపు అలవాట్లలో మార్పులు వచ్చాయని, మాంస కృతులు అధికంగా తీసుకోవడం రసాయనలతో కూడిన ఆహారం తినడం రోజువారీగా శ్రమ చేయకపోవడం ఈ వ్యాధికి ప్రధాన కారణమని తెలిపారు. చిన్న వయసు లోని చక్కెర వ్యాధి బారిన పడుతున్న వారి సంఖ్య రోజురోజుకి పెరుగు తుందని, నేను ఈ నాలుగు నెలల పాటు ఈ వ్యాధి మూలాలను అధ్య యనం చేశానని, శాశ్వత పరిష్కారం జరగాలంటే ప్రతి మహిళ వయస్సుతో సంబంధం లేకుండా అధికంగా చక్కెర ఉండే ఆహార పదార్థాలు పిండి వంటకాలు పాల పదార్థాలు తగ్గించాలన్నారు. ముఖ్యంగా మాంసకృతులు ప్రతి ఒక్కరూ ఆయిల్ తో కూడుకున్న తినడం తో ఈ వ్యాధి ఎక్కువ మందికి వస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ వారానికి 150 నిమిషాలు ప్రతిరోజు 30 నిమిషాల పాటు వాకింగ్, వ్యాయామయం చేయడం వలన వ్యాధి నుంచి తప్పించుకునే అవకాశం ఉందన్నారు. జీవన ప్రక్రియను మెరుగు పరచుకొని ఒత్తిడికి లోను కాకుండా కుటుంబ సభ్యులతో ఎక్కువ గడపడం గడపడం వలన ఈ వ్యాధి నుంచి తప్పించుకునే మార్గం ఒకటి అని తెలిపారు. ఉబకాయ వ్యాధి సోకిన వారిలో దానికి అను బంధంగా అనేక రకాల వ్యాధులు వస్తున్నాయని, ఎక్కువ శాతం క్యాన్సర్ లక్షణాలు కనిపిస్తున్నాయని తెలిపారు. ఆ వేదికపై ఇక్కడ జరుగుతున్న అంశాలు వివరించి వివిధ దేశాల నుంచి వచ్చిన డాక్టర్లు మహిళలపై వస్తున్న వ్యాధులు వారు చూపిన పరిష్కారం మార్గాలు తెలుసుకొని ప్రపంచం వ్యాప్తంగా అడ్వాన్స్ మందుల ద్వారా ఈ వ్యాధికి శాశ్విత పరిష్కారం కనుక్కొని పాలమూరుకు తీసుకురావడమే తన లక్ష్యమని తెలిపారు.

చదువుతోపాటు కరాటేలో రాణించాలి

- ఉత్సాహంగా కరాటే బ్లాక్ బెల్టు గ్రేడింగ్ పరీక్షలు
- బ్లాక్ బెల్ట్‌లు సాధించిన 12 మంది విద్యార్థులు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

విద్యార్థులు చదువుతోపాటు కరాటే మార్షల్ ఆర్ట్స్‌లో రాణించాలని సిరి చిల్డ్రన్స్ హాస్పిటల్ డాక్టర్ రాఘవేంద్రకుమార్అన్నారు. స్థానిక అప్పన్నపల్లిలోని కమ్యూనిటీహాల్‌లో బుధవారం జీకే మాస్టర్ షోటో కాన్ కరాటేడూ ఇండియా మహబూబ్ నగర్ పట్టణ ఉపాధ్యక్షులు, సీనియర్ మాస్టర్ నవీన్ కు మార్ ఆధ్వర్యంలో కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ రాఘవేంద్రకుమార్ విద్యార్థులను అభినం దించి మాట్లాడుతూ కరాటే మార్షల్ ఆర్ట్స్ వల్ల దేహదారుఢ్యంతో పాటు మానసికంగా ఎదగవచ్చని అన్నారు. చిన్నారులు కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చు కు నేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. బెల్టు గ్రేడింగ్ పరీక్షలను జీకే మాస్టర్ షోటోకాన్ చీఫ్ ఫౌండర్ జీ.క్రిష్టయ్య పర్యవేక్షించారు ఆయన మా ట్లాడుతూ జీకే షోటోకాన్ ఆధ్వర్యంలో విద్యార్థు లకు కరాటే శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధి స్తున్నట్లు తెలిపారు. మాస్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ బెల్టుగ్రేడింగ్ పరీక్షలో 12 మంది విద్యార్థులు బ్లాక్ బెల్ట్ సాధించినట్లు తెలిపారు. ప్రొవి జనల్ బ్లాక్ బెల్ట్ లను నందిని, భవ్య సాయి శ్రీ, ఎన్. భవ్య శ్రీ, జ్యోత్స్న, కే.అక్షర, పి. అక్షర, హృతిక్ కుమార్ దుర్గా, సాయి వర్షిని, ఎం.నందిని, కన్ఫర్మే షన్ మొదటి డాన్ బ్లాక్ బెల్టులను ఎస్.అభినవ్, నవతేజ పొందినట్లు తెలిపారు. అదే విధంగా బ్లాక్ బెల్ట్ డబుల్ ప్రమోషన్ ను ఎం.నందిని, కే అక్షర సాధించినట్లు తెలిపారు. బ్లాక్ బెల్ట్ పొందిన విద్యార్థులను ఏఎస్ఐలు నరేందర్ గౌడ్, యాదయ్య అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్లు శివ కుమార్, నవీన్, బ్లాక్ బెల్ట్ విద్యార్థులు భూపేష్, నిశాంత్, రవికుమార్, ఐశ్వర్య, హరిణి తదితరులు పాల్గొన్నారు.

అసమానతల అంతానికి ..
శ్రామిక రాజ్యస్థాపనే దిక్సూచీ

- మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి
- కార్మికోద్యమ నేత ఎం.బీ. కృష్ణయ్యకు ఘన నివాళి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

సమాజాన్ని పట్టిపీడిస్తున్న అసమానతల అంతానికి శ్రామిక రాజ్య స్థాపనే దిక్సూచీ అని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి అన్నారు. తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ అండ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో కార్మికోద్యమ ఏఐటీయూసీ నేత అమరజీవి ఎం.బీ.కృష్ణయ్య నాలుగో వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జరిగిన వర్ధంతి సభలో సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎం.బీ.కృష్ణయ్య ఉద్యమ స్ఫూర్తితో హక్కుల సాధనకై రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎం.బీ. కృష్ణయ్య లేబర్ జిల్లాగా ప్రఖ్యాతి చెందిన ఉమ్మడి పాలమూరు జిల్లాలో కార్మికుల సంక్షేమం, హక్కుల సాధనకై వీరోచిత పోరాటాలు ఏఐటీయూసీ సంఘం నిర్మాణంలో ఎనలేని కృషి చేశారని అన్నారు. ప్రభుత్వ వైద్యరంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల జీతాల పెంపుకై కార్మిక వర్గాన్ని సంఘటితం చేసి యాజమాన్యాల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక పోరాటాలను నడిపి విజయం సాధించారని కొనియాడారు. కార్మిక వర్గ దృక్పథం అలవర్చుకొని ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి ఏఐటీయూసీ సంఘం నీడలో తన తుది శ్వాస విడిచే వరకు పోరు సలిపిన నేత అని అన్నారు. ఎం బీ కృష్ణయ్య పోరాటాలు రాజకీయ చైతన్య ఒరవడి మరువలేనిదని అన్నారు. ఆయన ఆశయ సాధనలో కార్మికులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సురేష్ యూనియన్ బ్రాంచ్ నేతలు కార్మికులు మొగులన్న, రంగన్నచెన్నయ్య, బాల్ రాజ్, రామకృష్ణ, యాదయ్య, నరసింహ,యుగేందర్ రెడ్డి రాఘవేందర్, సాయి ప్రకాష్, మన్యం నైసన్, మున్నా, భాస్కర్, బాలు, శేఖర్, భాస్కర్, రాజు, గొండెలి యాదయ్య, నరసింహ, పద్మ, వసంత,సత్యమ్మ,వరలక్ష్మి, నాగమ్మ, అంజమ్మ, నాగలక్ష్మి, పద్మ, వెంకటమ్మ,చిట్టెమ్మ, అలివే లమ్మ, లక్ష్మి, చంద్రకళ, జ్యోతి, కళమ్మ, నాగ మణి, శైలజ, కవిత తదితరులు పాల్గొన్నారు

ఢిల్లీ కుర్చీ ఎవరిదో..?

- గెలుపు ధీమాలో ఆయా పార్టీల అభ్యర్థులు





నవ తెలంగాణ - బాలానగర్

ఈ నెల 13వ తేదీన పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి గెలుపు మాదే అంటూ కాంగ్రెస్. బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు ధీమాతో ఉన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో పార్లమెంటు స్థానానికి 25 మంది అభ్యర్థులు పోటీ పడగా అందులో ప్రధానంగా మూడు పార్టీలు నువ్వా.. నేనా అన్నట్లు పోటీపడి గెలుపు ధీమాలో ఉన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి..

రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారు . ఇక్కడ నేను గెలిస్తే దేశంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని ప్రజల సమస్యలన్నీ తీరుతాయని ఆయన ధీమాతో ఉన్నారు . సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలలో ఇప్పటికే రెండు అమలయ్యాయని, మిగతా పథకాలు త్వరలో అమలవుతాయని తానే గెలుస్తానని మహిళల ఓట్లన్నీ మనవేనని ధీమాతో ఉన్నారు.

బీజేపీ అభ్యర్థి డీకే అరుణ..

దేశంలో మూడవసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అవతారని, ప్రజలకు ఉచిత బియ్యం వివిధ పథకాలు అందజేస్తూ ప్రపంచంలోనే ఉత్తమ ప్రధాన మంత్రిగా ఎన్నికయ్యారని అందుకే యువ కులు, మహిళలు, కార్యకర్తలు బీజేపీకి అత్యధిక ఓట్లు వేశా రని తానే గెలుస్తానని ధీమా వ్యక్తం చేస్తున్నారు. మళ్లీ ప్రధానమంత్రి అయితే గ్రామాలలో ఉన్న సమ స్యలన్నీ పరిష్కరిస్తానని గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి..

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు ఇంటింటికీ నల్ల నీరు రక్షిత మంచినీటి సరఫరా పథకాలు చేసి రైతులకు నిరంతరంగా 24 గంటల విద్యుత్ చేసిన ఏకైక ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు అని అన్నారు. ఇప్పటికే దేశంలో రాష్ట్రంలో నెంబర్‌వన్ రాష్ట్రంగా చేసిన వ్యక్తి చంద్రశేఖర్ రావేనని గుర్తు చేశారు . యువకులు, ప్రజలు ఎన్నో పథకాలను వర్తింపజేసిన బీఆర్ఎస్ పార్టీ అధినేత చంద్రశేఖర్ రావే నాని ఈసారి పార్లమెంట్ ఎన్నికలు తానే గెలుస్తానని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.మహబూబ్‌నగర్ జిల్లాలో పార్లమెంట్ స్థానానికి 25 మంది అభ్యర్థులు పోటీ పడగా మూడు పార్టీలు నువ్వా నేనా అన్నట్టు ప్రచారంలో నిమగ్నమై ఎన్నికలలో పాల్గొన్నారు. ఎస్సీ , ఎస్టీ , బీసీ, మైనార్టీలకు చెందిన నాయకులూ కూడా తామే గెలుస్తామని ధీమాతో ఉన్నారు..

విద్యుదాఘాతంతో గేదె మృతి



నవ తెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండలంలోని దేవుని తిరుమలాపూర్ గ్రామంలో విద్యుదాఘాతానికి గురై గేదే మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. గేదె యజమాని బొల్లె దేవేందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం సాయంత్రం ఈదురు గాలులకు తన వ్యవసాయ పొలంలో చేట్టుకొమ్మ తగిలి కరెంటు వైర్లు తెగిప డాయని విషయం తెలవక గేదెను మేపడానికి వ్యవసాయ పొలంలోకి తీసుకువెళ్లగా కరెంటు వైర్లు తగిలి గేదె అక్కడికక్కడే మృతి చెందిందని, గేదే విలువ రూ.6000 ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరారు.

ఆర్‌పీఎల్ క్రికెట్ విజేతగా ఏస్వీ లెవన్ ఫైటర్స్



నవ తెలంగాణ - వెల్దండ

మండలంలోని రాచూర్ గ్రామంలో నిర్వహించిన ఆర్ పీ ఎల్ క్రికెట్ పోటీలు బుధవారం ముగిశాయి. గత వారం రోజుల నుంచి గ్రామంలో నిర్వహించిన ఆర్ పీ ఎల్ క్రికెట్ పోటీలు రసవత్తరంగా కొనసాగాయి. ఫైనల్ మ్యాచ్ రెండు జట్ల మధ్య హోరా హోరీగా కొనసాగింది. విజేత గాఎస్వీ లెవన్ ఫైటర్స్ నిలిచింది. మొదటి బహుమతి ఎస్వీ లెవన్ ఫైటర్స్ అందుకుంది. ద్వితీయ విజేత గా గోకమల్ల ఫైటర్స్, తృతీ య విజేత గా పీవీ ఫైటర్స్ నిలిచారు. బహు మతులను ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య , నాయకులు రాధా కిషన్ గౌడ్ ,పర్వతాలు , గోకమళ్ళ రాజు, తిరుపతిరెడ్డి ,ఆనంద్ , బాల కృష్ణ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భం గా నాయకులు మాట్లాడుతూ.. క్రీడలలో గెలుపోటములు సహజమని గ్రామీణ క్రీడా కారులకు ఇలాంటి పోటీలు ఉత్సాహం ఇస్తాయని అన్నారు. ఈ కార్య క్రమంలో క్రీడాకారులు గ్రామస్తులు తది తరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
వనపర్తి
గురువారం | మే 16, 2024 | www.navatelangana.com

ఎన్నికల సిబ్బందిపై .. పోలీస్ లాఠీ ఛార్జ్‌కి ఖండన

నవతెలంగాణ - వనపర్తి

సోమవారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నారాయణఖేడ్ జిల్లాలో ఎన్నికల సిబ్బందిపై పోలీసులు జరిపిన దాడి అమానుషమని ఈ దాడిని ఖండిస్తున్నట్లు టీఎస్ యూటీఎఫ్ వనపర్తి జిల్లా కమిటీ పేర్కొంది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.రవి ప్రసాద్ గౌడ్, డి.కృష్ణయ్య, ఉపాధ్యక్షులు హామీద్, బి.వెంకటేష్ సంయుక్త ప్రకటన చేస్తు ఎన్నికల కమిషన్ జారీ చేసిన జీవో 691 ప్రకారంగా రెమ్యూనరేషన్ అమలు చేయాలని కోరుతూ ఉత్తర్వులు విడుదల చేసిందని తెలిపారు. కాని నారాయణఖేడ్ ఆర్‌డీఓ నిబంధనలకు వ్యతిరేకంగా రెమ్యునరేషన్ చెల్లించడాన్ని టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఆందోళన చేశారని, పోలీసులను రప్పించి లాంటి చార్జీ చేయించడం హేమమైన చర్య అన్నారు. సంబంధిత ఆర్‌డీఓపై చర్యలు చేపట్టకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

డిగ్రీ అడ్మిషన్లకు దోస్త్ సహాయక కేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ - వనపర్తి

తెలంగాణ రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ మరియు తత్సమాన పరీక్షలు పాసైన విద్యార్థినీ, విద్యార్థులందరూ డిగ్రీలో ప్రవేశాల కొరకై దోస్త్ (డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ) ద్వారా దరఖాస్తు చేసుకోవాలని రిజిస్ట్రేషన్లు ప్రారంభమైనవని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, వనపర్తి జిల్లా దోస్త్ అడ్మిషన్ల కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వనపర్తి జిల్లాలోని విద్యార్థులందరూ ఇట్టి సహాయక కేంద్ర వసతిని వినియోగించుకొని, ఎలాంటి సాంకేతిక సమస్యలు గానీ, ఇతర సమస్యలు గానీ తలెత్తినట్లయితే 9100660940, 9491167549, 9490000670లకు సంప్రదించగలరని పేర్కొన్నారు. మొదటి విడత వెబ్ ఆప్షన్లు మే 20 నుండి ప్రారంభమవుతాయని, మొదటి విడత సీట్ల కేటాయింపు వివిధ కళాశాలకు జూన్ 6న ఉంటుందని, తర్వాత రెండవ విడత జూన్ 6 నుండి, మూడవ విడత జూన్ 19 నుండి ఉంటాయని, జూలై 8వ తేదీ నుండి మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. కావున విద్యార్థులందరూ ఇట్టి సదుపాయాన్ని వినియోగించుకోగలరని పేర్కొన్నారు.

ఎన్నికల సిబ్బందిపై పోలీసుల లాఠీచార్జి అమానుషం

నవ తెలంగాణ - వీపనగండ్ల



పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నారాయణఖేడ్ జిల్లాలో ఎన్నికల సిబ్బందిపై పోలీసుల లాఠీచార్జి చేయడం అమానుషమని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు అన్నారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన 691 జీవో ప్రకారం రెమ్యూనరేషన్ అమలు చేయాలని కోరుతూ ఉత్తర్వులు విడుదల చేసినప్పటికీ, కానీ నారాయణఖేడ్ ఆర్‌డీఓ నిబంధనలకు వ్యతిరేకంగా రెమ్యూనేషన్ చెల్లించడాన్ని వ్యతిరేకిస్తూ టీఎస్ యూటీఎఫ్ ఉపాధ్యాయులు ఆందోళన చేపట్టారన్నారు. పోలీసులను రప్పించి ఆందోళన చేస్తున్న వారిపై లాఠీచార్జి చేయించడం హేమమైన చర్య అని ఖండించారు. లాఠీ చార్జి చేయించిన ఆర్‌డీఓ అధికారిపై చర్యలు తీసుకోవాలని, లేకుంటే ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

గుర్తు తెలియని దుండగులు 500 ఈత చెట్ల కాల్చివేత

నవతెలంగాణ - పెబ్బేరు



పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లి గ్రామంలో శివారులో బుధవారం ఉదయం గీతకార్మికులు లేని సమయంలో గుర్తుతెలియని దుండగులు దాదాపు 500 ఈత చెట్లను దగ్ధం చేసారు. ప్రతి రోజు ఈతచెట్ల నుండి కంచిరావుపల్లి గ్రామ గీతకార్మికులు ఈతకల్లు సేకరించి గ్రామంలో అమ్ముకొని చాలా కుటుంబాలకు జీవనం సాగిస్తున్నారు. ఈత చెట్లు దగ్ధం కావడంతో గీతకార్మికుల జీవనోపాధిని కోల్పోవడం జరిగింది. ఇటీ చర్యకు పాల్పడున గుండగులపై సరైన చర్యతీసుకొని శిక్షించాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ విషయం తెలుసుకున్నా గౌడ సంఘాల వనపర్తి జిల్లా గౌడ సంఘాల జేఏసీ చైర్మన్ ఎస్.రామన్ గౌడ్, పెబ్బేరు మాజీ సర్పంచ్ వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మండల గౌడ సంఘం అధ్యక్షులు కే.రాజశేఖర్ గౌడ్, భాస్వరాజ్ గౌడ్, వెంకటయ్య గౌడ్, విష్ణు గౌడ్, సంఘటన స్థలం దగ్గరికి వెళ్లి పరిశీలించి అక్కడి నుండే ఎక్సైజ్ సీఐకి వీడియో కాల్ ద్వారా చూపించడం జరిగింది.

తప్పక గెలుస్తాం.. కాంగ్రెస్

నవతెలంగాణ - ఆత్మకూరు



ఆత్మకూరు మండల పరిధిలో గత పార్లమెంట్ ఎన్నికల్లో జరిగిన ఎన్నికల పోలింగ్‌లో తప్పకుండా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆత్మకూరు మండల అధ్యక్షులు పరమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఆత్మకూరు పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీధర్ రెడ్డి మండలంలో పెద్ద మొత్తంలో కాకున్న దాదాపు 6,000 మెజార్టీతో తప్పకుండా గెలిచి తీరుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇట్టి పోలింగ్‌కు కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పట్టుబడ్డ మద్యాన్ని ధ్వంసం చేసిన పోలీసులు



నవతెలంగాణ - ఆమనగల్

ఆమనగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడ్డ మద్యం బాటిళ్లను పోలీసులు ధ్వంసం చేశారు. వివిధ కేసుల్లో పట్టుబడ్డ మద్యం ధ్వంసానికి పోలీస్ శాఖ అధికారులు, ఎక్సైజ్ శాఖ జిల్లా ఉన్నత అధికారులకు నివేదించారు. ఈనేపథ్యంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం అమనగల్ పట్టణ సమీపంలోని గుట్ట వద్ద మద్యం బాటిళ్లను ధ్వంసం చేశారు. రూ.10 లక్షల విలువైన 1400 లీటర్ల మద్యం బాటిళ్లు ధ్వంసం చేసినట్టు ఎస్ఐ బాల్‌రామ్ తెలిపారు. పోలీస్, ఎక్సైజ్ మున్సిపల్ సిబ్బంది సమక్షంలో మద్యం బాటిళ్లను ధ్వంసం చేసినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ యాదయ్య పోలీస్ సిబ్బంది శివ, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు నీటి గుంటలో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-తాండూరు రూరల్

ప్రమాదవశాత్ నీటి గుంటలో చేపల వల తీసేందుకు వెళ్లిన ఒ వ్యక్తి ఆ గుంతలో పడి మృతి చెందాడు. ఈ ఘటన బుధవారం కరణ్‌కోట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది ఎస్ఐ విట్టల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. తాండూరు మండలం రాంపూర్ గ్రామానికి చెందిన డప్పు రాజునాయక్ (35) మంగళవారం సాయంత్రం గ్రామ శివారులో ఉన్న నీటి గుంతలో చేపల కోసం వలవేసి వచ్చాడు. మరుసటి రోజున తిరిగి దానిని తీసుకురావడానికి గుంత వద్దకు వెళ్లి, వల తీసే సమయంలో ప్రమాదవశాత్తు నీటి గుంతలో పడి, ఊపిరి ఆడక మృతి చెందాడు.



ఈ విషయాన్ని మరిది డప్పు రమేష్ భార్య సావిత్రి బాయికి ఫోన్ చేసి సమాచారం అందించాడు.

అక్కడికి వెళ్లినా ఆమె తన భర్త రాజునాయక్ ప్రమాదవశాత్తు నీటి గుంతలపడి మృతి చెంది ఉంటాడని, ఆయన మరణం పైన ఎలాంటి అనుమానం లేదంటూ ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ విట్టల్‌రెడ్డి తెలిపారు.

విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని ఎం.వి. రామన్ పాఠశాల జిల్లా టాపర్‌లను అభి నందించిన జిల్లా కలెక్టర్ శ్రీ.తేజస్ నంద్ లాల్ పవార్ బుధవారం కలెక్టర్ ఛాంబర్ నందు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి అని జిల్లా కలెక్టర్ తెలియచేశారు. వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలానికి చెందిన విద్యార్థులు 13 వ తేదీ విడుదల చేసిన సీబీఎస్ఈ 10వ తరగతి పరీక్షల ఫలితాలలో వనపర్తి జిల్లా మొదటి ర్యాంకు 484/500 97శాతం మార్కులు సాధించిన ఎం.వి.రామన్ పాఠశాల ఆత్మకూర్ విద్యార్థి ఎస్.శ్లోక ను జిల్లా కలెక్టర్ అభినందిస్తూ పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జి.వాత్సల్య (473), పి.దీపిక (471), ఈటె ధనుష్ చంద్ర (469),ఎ.నిహారి (467),వి.అభిజ్ఞ (464),కె.హరికృష్ణ (464),సయాద్ రిహాన్ (464),డి .ప్రణయ రెడ్డి (462),సాయి ప్రణీత్ రెడ్డి(462),టి.దీపిక రెడ్డి (461) మార్కులతో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తు వారిని ప్రోత్సాహిస్తూ మాట్లాడారు.

విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఎం.వి.రామన్ పాఠశాల విద్యార్థులు జిల్లా అత్యుత్తమ మార్కులు సాధించడం అభినందనీయమని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు,సహకరించిన పాఠశాల యాజమాన్యానికి, ప్రిన్సిపాల్‌కు ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.

గాయపడిన ఏడు మంది దళిత యువకులను పరామర్శించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

నవ తెలంగాణ - కందనూలు

మే 13న ఎన్నికల రోజు కొల్లాపూర్ నియోజకవర్గం పెద్దకొత్తపల్లి మండలం చిన్నకారపాముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ముఖ్యంగా నాయనోనిపల్లి మైసమ్మ దేవాలయం చైర్మన్ పిఏసిఎస్ చైర్మన్ అతని అనుచరులు అదే గ్రామానికి చెందిన దళిత యువకులపై చేసిన దాడిని తీవ్రంగా ఖండించిన నాగర్కర్నూల్ బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా నాగర్‌కర్నూల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ నాయకులపై, కార్యకర్తలపై ప్రశ్నించిన సామాన్యులపై సైతం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ వారిపై దాడులకు తెగబడుతున్నారన్నారు. దెబ్బలు తిన్న బాధితులు ఏమో నిందితులైతున్నారు. దాడులకు చేసినవారేమో వారేమో బాధితులు అయితున్నారని విమర్శించారు. సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా అయిన నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎన్ని దారుణాలు జరుగుతున్న పోలీస్ వ్యవస్థ అధికార పార్టీకి కొమ్ముగాస్తుందని స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు అండదండలతోనే జిల్లాలోని నా పలు గ్రామాల్లో విపరీతంగా దాడులకు తెగబడుతున్నారని తెలిపారు. గత ఐదు నెలలుగా దాడులు జరుగుతున్న అధికార పార్టీకి చెందిన నేతలను ఎవరిని అరెస్టు చేయకుండా తూతూ మంత్రంగా అరెస్టు చేసి చిన్నచిన్న కేసులు పెట్టి వాళ్లకు స్టేషన్ బెయిల్ ఇచ్చి బయటికి పంపుతున్నారని ఆరోపించారు. చంపడానికి పెద్ద పెద్ద కట్టెలు కర్రలు పట్టుకొని వచ్చి సాక్షాత్తు పోలీసుల ముందలే విపరీతంగా కొట్టిన కూడా అటెంప్ట్ మర్డర్ కేసులు పెట్టకుండా నార్మల్ కేసులు పెట్టి చేతులు దులుపుకుంటున్నారని తెలిపారు.



బాధితులు వెళ్లి కంప్లైంట్ ఇచ్చినా కూడా బాధితుల తరపున కంప్లైంట్ తీసుకోకుండా వారు ఇచ్చిన కంప్లైంట్ ని చిత్తు కాగితంలా తీసేస్తూ నిందితులకు సహకరిస్తున్నారని, ఈ విషయంలో పోలీసులు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. రేపు తెలంగాణ డీజీపీని రాష్ట్ర మానవ హక్కుల సంఘం కేంద్ర మానవ హక్కుల సంఘం మరియు కేంద్ర రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్లను, సంప్రదించి వారికి ఫిర్యాదు చేస్తామన్నారు.

చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగేంతవరకు బీఆర్ఎస్ పార్టీ తరపున ఎంత దూరమైనా పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆకస్మికంగా ఉపాధి కూలీల హాజరు పట్టిక పరిశీలన

- కొలతలు ప్రకారం పని చేయాలి : ఏపీడి సుల్తాన్

నవతెలంగాణ - పానగల్



కూలీల స్థితిగతులు అడిగి తెలుసు కుంటున్న ఈపీడీ సుల్తాన్ పాన్గల్ మండలం తెల్లరాళ్లపల్లి తండాలో బుధ వారం రోజు ఏపీడీ సుల్తాన్ సందర్శించి ఉపాధి కూలీల హాజరు పట్టికను పరిశీలన చేసి ఉపాధి కూలీలతో ఏపీ డి సుల్తాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూలీలకు అన్ని రకాల వస్తువులు కల్పించడం జరిగిందని వారు కూలీలను సూచించారు. రోజువారీగా కూలి ఇంత వస్తుందని కూలీలను అడిగి తెలుసుకు న్నారు. 180, పైనుంచి 200 వరకు వస్తుందని కూలీలు వివరించారు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన కొలతలు ప్రకారం చేసి దాన్నితో పాటు అదనంగా ఎండాకాలంలో కొంత డబ్బులు యాడ్ చేసి కూలీలకు 200 వరకు కూలీ కల్పిస్తున్నామని వారు ఉన్నారు ప్రతి మనిషి కొలతలు ప్రకారం పనిచేసి 300 వరకు డబ్బులు తీసుకోవచ్చని కూలీలకు సూచించారు ఎండాకాలంలో ఉదయం ఏడు గంటల వచ్చి 12 గంటల వరకు పని చేయాలని కూలీలను సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నర్మద, టెక్నికల్ అసిస్టెంట్ సునీత, ఫీల్డ్ అసిస్టెంట్ సోమ్లా, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వెంకటేష్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆమనగల్



ఆమనగల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ దేరంగుల వెంకటేష్ జన్మదిన వేడుకలు బుధవారం ఆమనగల్ పట్టణంలో బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పుట్టిన రోజు వేడుకల్లో నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, అచ్చం పేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తదితరులతో కలిసి వెంకటేష్ కేక్ కట్ చేశారు. కార్య క్రమంలో భాగంగా బీఆర్ఎస్ శ్రేణులు వెంకటేష్‌ను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన పార్టీ నాయకులతో కలిసి పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. మొక్కలు నాటి వాటికి కంచెలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు నేనావత్ అనురాధ పత్య నాయక్, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షులు దోనాదుల కుమార్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ రమేష్ నాయక్, నాయకులు చలిచీమల సతీష్, నాగిళ్ళ జగన్, రమేష్ నాయక్, ఆనంద్, గణేష్ పాల్గొన్నారు.

గ్యారంటీల అమలుపై ప్రజా తిరుగుబాటు తప్పదు

- నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- పార్లమెంట్ ఎన్నికల సరళిపై బీఆర్ఎస్ నేతలతో చర్చ

నవతెలంగాణ-ఆమనగల్



పార్లమెంటు ఎన్నికల ఫలితాల అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు, గ్యారెంటీల అమలుపై ప్రజా తిరుగుబాటు తప్పదని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం ఆమనగల్ పట్టణంలో స్థానిక నాయకులతో పాటు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తదితరులతో కలిసి ఆయన సమావేశ మయ్యారు. ఈసందర్భంగా పార్లమెంటు ఎన్నికల పోలింగ్ సరళి, నియోజకవర్గంలో ఆయా పార్టీల బలాబలాలు, విజయ అవకాశాలపై చర్చించారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌లో ప్రజలు బీఆర్ఎస్‌ను ఆదరించారని ఆయన చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ గెలిచే స్థానాల్లో నాగర్ కర్నూల్ మొదటి స్థానంలో నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్ర రాష్ట్ర రాజకీయాల్లో మలుపు తిప్పిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మంచి ఫలితాలు సాధించ బోతుందని పోలింగ్ సరళిని బట్టి తెలుస్తుం దన్నారు. అదేవిధంగా దేశంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ, కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటమిలో దేనికి ప్రభుత్వం ఏర్పాటుకు కావాల్సిన మెజార్టీ స్థానాలు వచ్చే పరిస్థితులు లేవని, ఈనేపథ్యంలో ప్రాంతీయ పార్టీలే కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో కీలక భూమిక పోషిస్తాయని ఆయన తెలిపారు. పార్టీ విజయం కోసం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎంతగానో శ్రమించడం అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో జడ్పీ టీసీ సభ్యులు నేనావత్ అనురాధ పత్య నాయక్, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షులు దోనాదుల కుమార్, బీఆర్ఎస్ మున్సిపాలిటీ యూత్ వింగ్ అధ్యక్షులు దేరంగుల వెంకటేష్, మాజీ మార్కెట్ డైరెక్టర్ రమేష్ నాయక్, నాయకులు నాగిళ్ళ జగన్ చలిచీమల సతీష్, భాస్కర్, గణేష్, ఆనంద్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్‌లో పూర్తవుతున్న పోస్టుమార్టం గది

నవతెలంగాణ - ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉన్న పోస్టుమార్టం గది దాదాపు పూర్తవుతున్నది. గత కొంత కాల క్రితం పోస్టుమార్టం గదిలేక బహిరంగ ప్రదేశంలో పోస్ట్ మార్టం చేస్తున్నట్లు వచ్చిన విషయంపై స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ నందలాల్ పవర్ సందర్శించి పోస్టుమార్టం గదికి నిధులు కేటాయించి నిర్మాణానికి పూనుకోవడం జరిగింది. గత కొన్ని రోజులుగా నిర్మిస్తున్న పోస్ట్ మార్టం గది దాదాపు పూర్తి గావస్తున్నది, ఇట్టి ఆసుపత్రికి ఆత్మకూరు మండలమే కాకుండా చుట్టుపట్ట మండలలైన అమరచింత , నర్వ, చిన్నచింతకుంట, మదనాపురం, మండలాల మృతదేహాలను కూడా ఇక్కడే పోస్టు మార్టం చేస్తారు. దీనితో పోస్టుమార్టం ఆవశ్యకత ఏర్పడినది. త్వరలోనే వినియోగంలోనికి రానున్నది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
గురువారం | మే 16, 2024 | www.navatelangana.com

విధులను నిర్లక్ష్యం చేస్తున్న వారికి నోటీసులు

స్పందన

- కావాలని ఇబ్బందుల పెట్టడం లేదు
- డిపో మేనేజర్ పి.ఎండి.ప్రసాద్

నవతెలంగాణ - అచ్చంపేట

బుధవారం నవతెలంగాణ దిన పత్రికలో కార్మికులను ఇబ్బందులు పెడుతున్న డిపో మేనేజర్ అనే కథనం వచ్చింది. దీనికి డిపో మేనేజర్ పి.ఎండి.ప్రసాద్ స్పందించారు. నవతెలంగాణతో ఫోన్‌లో మాట్లాడి వివరణ ఇచ్చారు. విధులను నిర్లక్ష్యం చేస్తున్న వారికి నోటీసులు ఇస్తున్నాను. కావాలని ఇబ్బందుల పెట్టడం లేదు. డిపో మేనేజర్ తెలిపారు. కార్మికులు క్రమశిక్షణతో ఉండాలని సూచిస్తున్నానని తెలిపారు. నిబంధనల ప్రకారం షోకాస్ నోటీసులు తీసుకున్నవారు. పర్మిషన్ లేకుండా విధులకు హాజరు కాకపోతే వారి ఉద్యోగం పోతుంది. ముగ్గురు కార్మికులకు షోకాస్ నోటీసులు ఇచ్చాను. అయినప్పటికీ పర్మిషన్ లేకుండా సెలవు తీసుకుంటున్నారనీ గుర్తు చేశారని, అయినప్పటికీ కఠిన చర్యలు తీసుకోకుండా మానవ త్వంతో వ్యవహరించడం జరుగుతుందన్నారు.



కళాశాలల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ - కందనూలు

2024-25 విద్యా సంవత్సరంలో కార్పొరేట్ కళాశాలల్లో ప్రవేశానికి ఈ నెల 15 నుంచి 30 వరకు దరఖాస్తు చేసుకోనుటకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు http://telanganaepass.cgg.gov.in

అంతర్జాలం ద్వారా సంబంధిత ధృవ పత్రాలతో దరఖాస్తులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామ్‌లాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశం మార్చి 2024లో పదో తరగతిలో ఉత్తీర్ణులై జీపీ 7.0 ఆ పైన సాధించిన విద్యా ర్థులు మాత్రమే అర్హులు. ఇట్టి కార్పొరేట్ కళాశాలలో ప్రవేశానికి ప్రభుత్వ పాఠశాలలు, జిల్లా పరిషత్ పాఠశాలలు, తెలంగాణ రెసిడెన్సియల్ పాఠశాలలు, ఎయిడేడు పాఠశాలలు, బెస్ట్ అవైలబుల్, నవోదయ పాఠశాలలు, తెలంగాణ ఆదర్శ పాఠశాలలు, కస్తుర్బా పాఠశాలలో చదివిన విద్యార్థులు మాత్రమే అర్హులు. కావున విద్యార్థిని, విద్యార్థులు పైన తెలిపిన ప్రకారం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా వారి వారి పేర్లు తక్షణమే నమోదు చేసుకోవాలని కోరారు. మిగతా వివరాలకు షెడ్యూల్ కులాల అభివృద్ధి కార్యాలయం నాగర్‌కర్నూల్‌లో తెలుసుకోవాలన్నారు.



ఆలయానికి బంగారు గొలుసు విరాళం



నవతెలంగాణ - అచ్చంపేట

శ్రీశైలం ఉత్తర ద్వారంగా పేరుగాం చిన మండల పరిధిలోని ఉమామహేశ్వర స్వామి దేవాలయానికి హైదరాబాద్ వాస్తవ్యులు రవికాంత్ గౌడ్, సతీమణి రమ్యలు బుధవారం రూ.80వేలు విలు వచేసే బంగారు గొలుసు విరాళంగా ఇచ్చారు. గతంలో వీరు శ్రీ ఉమామ హేశ్వరస్వామి దేవస్థానంను దర్శించుకు ని తమ కోరికలు నెరవేరాలని స్వామి వారికి మొక్కారు. మొక్కులు తీరడంతో బంగారం గొలుసును ఇచ్చారు. దేవస్థా న కమిటీ చైర్మన్ కందూరి సుధాకర్, ఈవో శ్రీనివాసరావులు వారిని సన్మానిం చారు. దాతలు విరాళాలు ఇచ్చి దేవాలయం అభివృద్ధికి సహకరించాలని వారు పిలుపునిచ్చారు.

అరుణ్ 'కవిత'కు ప్రోత్సహాక బహుమతి

నవతెలంగాణ - కందనూలు

సాయుధ తెలంగాణ పోరాట యోధులు కర్క ముత్తారెడ్డి స్మారకార్థం ఉమ్మడి రాష్ట్రస్థాయిలో వసుంధర విజ్ఞాన వికాస మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన కవితల పోటీలో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన కవి, రచయిత ఫిజిక్స్ అరుణ్ కుమార్ మత సామరస్యం-భారతీయత అనే అంశంపై రాసిన కవిత ప్రోత్సాహక బహుమతి గెలిచిందని కన్వీనర్ సుమలత ప్రకటించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ కరోనా సమయంలో యావత్ ప్రపంచంకుల, మత సరిహద్దులు దాటేసి మానవత్వంను ప్రదర్శిం చిందని, మానవత్వమే మన దేశ సందేశంగా చరిత్ర చెబుతున్నదని, గౌతమ బుద్ధుడు, వివేకానందుడు, గాంధీజీ, అంబేద్కర్, మదర్ థెరిస్సా, అబ్దుల్ కలాం వంటి మహానుభావులు భవిష్యత్ తరాలకు మానవతపు పరిమళాన్ని ప్రకాశించేలా చేసారన్నారు. నిర్వాహకులకు అరుణ్ ధన్యవాదాలు తెలిపారు.



ఉమామహేశ్వరంలో ఎన్ఆర్ఐ పూజలు



నవతెలంగాణ - అచ్చంపేట

శ్రీశైల ఉత్తర ముఖద్వారమైన ఉమామహేశ్వ క్షేత్రంలో బుధవారం టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ అడ్వయిజరీ కమిటి మెంబర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బొజ్జ అమరేందర్‌రెడ్డి, కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు చేశారు. పాపనాశిని గుండం వద్ద పుణ్యస్నానమాచరించి, గణపతిపూజ, అమ్మవారికి కుంకుమార్చన, శివుడికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారులు ఘనంగా సన్మానించారు. ఆలయ చరిత్ర గూర్చి ఆలయ ప్రధాన అర్చకుడు, రాష్ట్ర స్థాయి ఉత్తమ అర్చకుడు వీరయ్యశాస్త్రి వివరించారు. ఆలయం గతంలో కంటే ఎంతో అభివృద్ధి చెందిందని, ఆలయాభివృద్ధికి పాటు పడిన ఆలయ కమిటి ఛైర్మన్ కందూరి సుధాకర్‌ను ప్రత్యేకంగా అమరేందర్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గీతారెడ్డి, అక్షిత్‌నివేద్‌రెడ్డి, అన్నికారెడ్డి, ఆలయ సిబ్బంది కవికుమార్, రామకృష్ణ, జగన్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

డప్పు కళాబృందంతో ఘనంగా మేడే

నవతెలంగాణ - కొల్లాపూర్

కొల్లాపూర్ మండలం ముక్కిడి గుండం గ్రామ బస్టాండ్ ఆవరణలో కార్మికుల మేడే దినోత్సవాన్ని బుధవారం డప్పు కళాబృందంతో ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ గ్రామ నాయకులు ముదరకొల్ల కృష్ణయ్య నాయకత్వంలో జెండా ఆవిష్కరణ సీఐటీయూ సీనియర్ నాయకులు ఆడెం శంకరయ్య జెండా ఆవిష్కరించారు. ఈ జెండా ఆవిష్కరణ సందర్భం గా నల్లవెల్లి క్రాంతి కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. అశోక్ మాట్లాడుతూ మన గ్రామంలో హమాలి యూనియన్ సమస్యలపై ఐక్య పోరాటాలు నిర్వహించాలన్నారు. గ్రామం లో మనమంతా కలిసి ఉండాలన్నారు. కుల మత వర్గ వర్ణ భేదం లేకుండా సమస్యలపై ప్రతి ఒక్కరు స్పందించాలని గ్రామ యూనియన్ హమాలీలకు పిలుపునిచ్చారు. మే డే వర్కర్స్ మే డే ఐక్యతను చాటి చెప్పే రోజుగా మనమందరం గుర్తుపెట్టుకోవాలని కార్మిక కర్షక రైతు సోదరులకు వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు లేనిదే మనుగడ కొనసాగదని వివరించారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తారసింగ్, హమాలి యూనియన్ గ్రామ నాయకులు ఆడెం నరసింహ, రాచూరి మల్లయ్య, బూర్గం బాలపీర్, పెద్దాపురం పరమేష్, తూల ఎల్లయ్య, తుల రాజు, సభావాత్ సేవ్య, పాతావత్ శంకర్, బూర్గం వెంకటస్వామి, పల్లె చింతలపల్లి బాలపీరు, చెన్నయ్య కృష్ణయ్య, నరసింహ, మహిళలు వెంకటమ్మ, లక్ష్మి, సుభద్రమ్మ, దేవమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు బహిష్కరించాం..
మైనింగ్‌కు వస్తే అడ్డుకుంటాం..!

- మైలారం గ్రామాన్ని రూపు మాపేందుకే
- పురాతన శివాలయం కనుమరుగు
- పసుపక్షాదుల జీవనం అగమ్య గోచారం
- ఇండ్లు పగుళ్లు ఊరుదుమ్ముమయం
- క్షీణించనున్న ప్రజా ఆరోగ్యం



'ఐకమత్యమే మహాబలం' అన్న మహనీయుల సూక్తిని ఆ గ్రామస్తులు సదా అనుసరిస్తున్నట్లుంది. అందుకేనేమో మా గ్రామ ఉనికి.. మా భవితవ్యం ప్రమాదం బారిన పడనుందని కూడ బలుక్కున్నారు కాబోలు అనిపిస్తుంది. మరి అందుకేనేమో ఆ గ్రామస్తులు ఒక్కటయ్యారు. మనసులోని మనస్పర్ధలను పక్కకు పెట్టి ఐక్యత గొంతుకతో నినదిస్తున్నది ఏమంటే.. 'మైలారం గుట్టపైకి మైనింగ్ తవ్వకాలకు వస్తే అడ్డుకుంటం' అంటున్నారు. మండల పరిధిలోని మైలారం గుట్టపై మైనింగ్ తవ్వకాలకు వస్తున్న మైనింగ్ కాంట్రాక్టర్లను గ్రామస్తులు అడ్డుకుంటున్న వైనం నవ తెలంగాణ కథనంలో...

నవతెలంగాణ - బల్మూరు

మండల పరిధిలోని మైలారం గ్రామం మైలారం గుట్టకు సమీపాన ఉన్నది. గుట్టపై మైనింగ్ తవ్వకాలు జరిపేందుకు భారీ యంత్రాలతో వచ్చిన కాంట్రాక్టర్లలో యంత్రాలను అడ్డుకున్నారు. మైనింగ్ తవ్వకాలను ఆపాలని తమకు అధికారికంగా హామీ ఇవ్వాలని అంతవరకు ఎన్నికల్లో పాల్గొనమంటూ తేల్చి చెప్పారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికలను బహిష్కరిస్తామంటూ హెచ్చరిస్తూ వస్తున్నారు ఆ గ్రామస్తులు. అయినప్పటికీ అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని ఆ గ్రామస్తులకు ఎలాంటి హామీ ఇవ్వలేదు అని, అందుకే పార్లమెంటు ఎన్నికలను బహిష్కరించామని అలాగే మైండింగు తీసేందుకు కాంట్రాక్టర్లు యంత్రాలతో వచ్చినట్లయితే వారిని కూడా గ్రామస్తులమందరం ఒక్కటిగా ఉండి అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నారు.

మైలారం గుట్టపై మైనింగ్ తవ్వకాలు జరపడంతో మైలారం గ్రామాన్ని నామరూపాలు లేకుండా తుడిచి పెట్టేందుకు భవిష్యత్తులో ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. తమ గ్రామాన్ని తరలించేందుకు ప్రయత్నిస్తున్నారని తాము గ్రామాన్ని విడిచి వెళ్ళమని తమ గ్రామాన్ని కాపాడుకుంటామని పట్టుబట్టారు.

మైలారం గుట్ట సమీపాన ఉన్న పురాతన శివాలయం మైనింగ్ తవ్వకాలతో పూర్తిగా కనుమరుగయ్యే అవకాశం ఉందని తాము ఎన్నో ఏళ్లుగా శివాలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకుంటున్నామని తెలిపారు. అలాంటి శివాలయం కూడా తవ్వకాలలో కలిసిపోయే ప్రమాదం ఉందని, అందుకే మైనింగ్ తవ్వకాలను అడ్డుకుంటున్నామని తెలిపారు. మైలారం గుట్టపై తాము పొద్దున లేచింది మొదలు రాత్రి వరకు గుట్టపైనే తమ పశువులను, గొర్రెలను మేకలను మేపుకుంటామని, అలాంటి మాకు జీవనాధారం కోల్పోతామని తన బతుకుదెలు భారం అయిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. గుట్టపైన అనేక రకాల పక్షులు నివాసం ఉంటున్నాయని, పక్షులు కూడా కనుమరుగవుతాయని వాపోయారు.



మైనింగ్ తవ్వకాల వల్ల తమ ఇండ్లు పగుళ్లకు గురవుతాయని ఊరు ఊరంతా దుమ్మురేచి పోతుందని దిక్కుతోచక్క పోతామని అంటున్నారు. గ్రామంలో ఉన్నది ఎక్కువ శాతం సన్న చిన్న కారు రైతులను మరియు నిరుపేదళం ఉన్నామని తాము వేరే ఎక్కడికో వెళ్లి బతకలేమని గ్రామంలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని, గ్రామానికి ఎలాంటి హాని జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మైనింగ్ తవ్వకాలతో దుమ్మురేసి ప్రజల ఆరోగ్యాలు దెబ్బతినే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యరీత్యానైనా మైనింగ్ తవ్వకాలను ఆపాలని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని పలువురు కోరుతున్నారు. మైలారం గ్రామస్తులను పార్లమెంటు ఎన్నికలనే బహిష్కరించాం. అదేవిధంగా మైనింగ్ తవ్వకాలను కూడా అడ్డుకుంటామని తమ గ్రామాన్ని తమ వ్యవసాయ భూములను తాము ఊరిని విడిచి ఎక్కడ వెళ్లబోమని వారి సందర్భంగా హెచ్చరిస్తున్నారు. సంబంధిత ప్రభుత్వం, అధికారులు స్పందించి మా గ్రామానికి ఎలాంటి మైనింగ్ తవ్వకాలు లేకుండా చూడాలని కోరుతున్నారు.



భూసేకరణ, విస్తరణ పనులు వేగం పెంచాలి : కలెక్టర్



నవతెలంగాణ - కందనూలు

జాతీయ రహదారి పనులు, భూసేకరణ పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం నాగర్‌కర్నూల్ కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ సంబధిత శాఖలైన రెవెన్యూ, జాతీయ రహదారి అధికారులతో భూసేకరణ పనులు, జాతీయ రహదారి పురోగతి పనులపై సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారికి సంబంధించి జిల్లాలోని కొల్లాపూర్ మండల పరిధిలోని వరిదేల గ్రామ పరిధిలో భూసేకరణ పనులను వేగవంతం చేయాలని, అందుకు సంబంధించిన భూ యజమానులు, రైతులకు రావలసిన నష్టపరిహారాన్ని త్వరితగతిన చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లాలో నేషనల్ హైవే అభివృద్ధి పనులు, నేషనల్ హైవే-167 కె కల్వకుర్తి నుంచి కొల్లాపూర్ వరకు 79 కిలో మీటర్ల వరకు కొనసాగుతున్న విస్తరణ పనుల్లో వేగం పెంచాలన్నారు. లాండ్ అక్విజేషన్ పెండింగ్ పనులు అన్నీ త్వరితగతిన పూర్తి కావాలని, అవార్డు పరిహారం చెల్లింపుల పురోగతిపై త్వరలో సమీక్షించనున్నట్లు తెలిపారు. కల్వకుర్తి నుంచి కొల్లాపూర్ వరకు 79 కిలో మీటర్ల పరిధిలో కొనసాగుతున్న విస్తీర్ణం పనుల్లో ఇప్పటివరకు 33 కిలో మీటర్ల రహదారి పనులు పూర్తయినట్లు జాతీయ రహదారి ఆర్ అండ్ బీ ఎస్ఈ కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారి ఆర్ అండ్ బీ ఎస్ఈ ధర్మారెడ్డి, కొల్లాపూర్ ఆర్డీవో నాగరాజ్, రెవిన్యూ ఆర్ అండ్ బీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగి స్ఫూర్తితో లోక్ సభ ఎన్నికలు విజయవంతం : కలెక్టర్



నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా నిర్వహించడంలో ఎన్నికల అధికారులు, సిబ్బంది తమవంతు బాధ్యతలను సమర్థవంతంగా స్ఫూర్తి దాయకంతోనే ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేశామని పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు. ఎన్నికలు విజయవంతంగా పూర్తి కావడంతో ఎన్నికల అధికారులు, సిబ్బంది బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌కు పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగియడంలో ఎన్నికల అధికారులు, సిబ్బంది అందరి సమన్వయం, సమిష్టి కృషి వల్లనే జిల్లాలో ఎన్నికలు విజయవంతం అయ్యాయన్నారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన మార్చి 16 నుంచి మే 14 మంగళవారం ఉదయం స్ట్రాంగ్ రూముల్లో ఈవీఎంల భద్రపరిచే ప్రక్రియ వరకు ఎన్నికల నిర్వహణలో వనపర్తి, గద్వాల జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లాల నోడల్ అధికారులు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఏఆర్వోల సహాయ, సహకారాల సమిష్టి భాగస్వామ్యంతో ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేశామన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు. జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం చాలా సంతోషమన్నారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ విభాగం నోడల్ అధికారులు సిబ్బందికి మంచి శిక్షణను అందజేసి ఎన్నికలను సమర్థవంతంగా నిర్వర్తించడంలో కీలక భాగ్యస్వామ్యం సాధించారన్నారు. ఎన్నికల సిబ్బందికి వసతులు కల్పించడం, నాణ్యమైన భోజనాన్ని అందించడంలో అధికార యంత్రాంగం సఫలీకృతమైందన్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగ్యస్వాములైన అధికార యంత్రాంగాన్ని కలెక్టర్ ప్రశంసించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ విభాగాల ఎన్నికల నోడల్ అధికారులు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

నవతెలంగాణ -కల్వకుర్తి

కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం ఆధ్వర్యంలో ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న పలువురు నర్సులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్లాస్మేట్ క్లబ్ జిల్లా కార్యదర్శి లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అంతర్జాతీయ నర్సులు దినోత్సవం సందర్భంగా ఆస్పత్రిలో సేవలందిస్తున్న నర్సులను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు రాజేందర్, ఉపాధ్యక్షులు చిగుళ్లపల్లి శ్రీధర్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జా తీయ నర్స్ దినోత్సవం సందర్భంగా బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న నర్సులను క్లాస్‌మెంట్ క్లబ్ రాష్ట్ర నాయకురాలు సి.శోభారాణి మండల క్లాస్మేట్ క్లబ్ సభ్యులు నర్సులైన భాగ్యమ్మ, వెంకటమ్మ, జ్యోతి, స్వప్నలను శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ల్యాబ్ టెక్నీషియన్ లక్ష్మీనరసింహగౌడ్, ఫార్మసిస్ట్ సంపత్, సిహెచ్‌ఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.



వడ్ల కొనుగోలు వ్యవసాయ మార్కెట్

నవతెలంగాణ - కొల్లాపూర్ రూరల్

మహాలక్ష్మి సంఘాల ఆధ్వర్యంలో వ్యవసాయ వడ్ల కొనుగోలు మార్కెట్ ను కొల్లాపూర్ మండలం, ముక్కిడి గుండం గ్రామంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శారద లోకేష్, మాజీ ఎంపిటిసి బోడమ్మ లోక్య నాయక్, సింగల్ విండో డైరెక్టర్ దేశవత్ భోజ్యా నాయక్, అగ్రికల్చర్ ఏఈఓ మోహన్, మహాలక్ష్మి సంఘాల వారు ఏపీఎం తిరుపతయ్య, సీసీ శేఖర్, డీడీ నరసింహ, ముక్కిడి గుండం గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు కోడావత్ శాంతమ్మ, మొల్ల చింతపల్లి గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు హైమావతి, బుక్కర్ లక్ష్మి, ముక్కిడి గుండం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో అరాచక పాలన నడుస్తుంది

- మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- పోలీసులు అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్నారు

నవతెలంగాణ - అచ్చంపేట

అచ్చంపేటలో అరాచక పాలన నడుస్తుందని, బీఆర్ఎస్ వార్డ్ కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజు కుటుంబంపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. బుధవారం బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్‌తో కలిసి పరామర్శించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులపైన అధికారం ఉందని అహంకారంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దాడి చేస్తుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణకు 15ఏళ్లుగా అధికారం లేకపోయింది. ఇప్పుడు అధికారం రాగానే అక్రమ ఇసుక రవాణా, అక్రమ మైనింగ్ పేరుతో ప్రతి నెల 50లక్షల రూపాయలు తన ఇంట్లోకి పోతున్నాయని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రజావ్యతిరేక విధానాలను ప్రోత్సహిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశాడు. మారణాయుధాలతో ఇంట్లోకి వచ్చి దాడులకు పాల్పడితే పోలీసులు ఇప్పటివరకు ఒక్కరిని కూడా ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీ స్పందించి సుమోటాగా కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భారత రాష్ట్ర సమితి కార్యకర్తలకు, నాయకులకు పార్టీ అండగా ఉంటుందని ఎవరు కూడా భయభ్రాంతులకు గురి కావద్దని సూచించారు. విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, సుంకరి బాలరాజు, లింగం పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట-గద్వాల
గురువారం | మే 16, 2024 | www.navatelangana.com

బ్రిక్స్ దేశాల యువజన సదస్సుకు.. అయ్యప్ప ఎంపిక



నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రానికి చెందిన ఏబీవీపీ నాయకులు, బీజేపీ నాయకులు ఎల్. అయ్యప్ప న్యాయవాది బ్రిక్స్ దేశాల యువజన సదస్సు ఎంపికయ్యారు. ఈ నెల 15వ తేదీ, 16వ తేదిలో సౌత్ ఆఫ్రికాలో జరుగుతున్న బ్రిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్రిక్స్ దేశాల యువజన సదస్సు కు భారతదేశం నుంచి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా న్యాయవాది అయ్యప్ప మాట్లాడుతూ ఈ సమావేశంలో విద్యారంగంలో నూతన ఆవిష్క రణలు, నూతన టెక్నాలజీ, బ్రిక్స్ దేశాల మధ్య సాంస్కృతిక విషయాలపై సెమినార్లు జరగనున్నాయని తెలిపారు. బ్రిక్స్ దేశాల యువజన సదస్సుకు ఎంపిక కావడం అదృష్టంగా భావిస్తున్నానని హర్షం వ్యక్తం చేశారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ - మరికల్

మరికల్ ఎంపీడీవో కార్యాలయంలో మరికల్ మండల సర్వసభ సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పావని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి నారాయణపేట, మక్తల్ ఎమ్మెల్యేలు చిట్టెం పర్ణిక రెడ్డి, వాకిటి శ్రీహరి హాజరవుతున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖ అధికారులు విధిగా సమావేశానికి హాజరై మండల సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎంపీ డీఓ కోరారు.



వైద్యారోగ్యశాఖను సందర్శించిన స్టేట్ టీం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి యూనిసెఫ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి మిస్ సిమ్రాన్, స్టేట్ టీం సౌజన్య, రవి నాయుడుకి జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ శశికళ పూల బొకేతో ఆహ్వానం పలికారు. అనీమీయ ముక్త్ భారత్ గురించి పలు సబ్ సెంటర్ లను సందర్శి ంచారు. ముఖ్యంగా ఎనీమియా ముక్త్ భారత్ ప్రోగ్రాం సమీక్షించుటకు గాను జమ్మిచేడ్, ధరూర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లలో ఆరు నెలల నుంచి 49 సంవత్సరముల వరకు వారిలో రక్తహీనత రాకుండగా ఐరన్ పోలిక్ యాసిడ్ సప్లిమెంట్ ఎలా వాడుతున్నారు. అనగా ఐఎఫ్ఏ టాబ్లెట్లు , ఐఎఫ్ఏ సిరప్ లను, నులుపురుగుల మాత్రలు ఆల్బం డజోల్ మాత్రలు ఎలా వాడుతున్నారు అనే దిశగా ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలను, అంగన్వాడీ టీచర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ స్రవంతి డాక్టర్ రాజు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏంజెల్ ఎం పీ హెచ్ ఈ ఓ రవీందర్ , సూపర్వైజర్ విజయ భాస్కర్ , జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యాంసుందర్, మక్షుద్ , ఏఎన్ఎం కవిత శోభారాణి పాల్గొన్నారు.

సమసమాజ స్థాపనకు పోరాడుదాం

- సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఎం.కృష్ణ



నారాయణపేటటౌన్ : సమసమాజ స్థాపన కోసం పోరాడుదాం అనీ సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఎం.కృష్ణ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ నగర్, భగత్ సింగ్ భవన్ సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యాలయంలో బుధ, గురువారాలలో రెండు రోజులపాటు జరిగే పార్టీ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను బుధవారం ప్రారంభించారు. ఈ తరగతులను సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బీ.రాము ప్రారంభించగా, మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఎం.కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో పేద, బడుగు , బలహీన వర్గాల ప్రజల ఆ దినంలో ఉండాల్సిన ప్రభుత్వ రంగ సంస్థలన్నిటినీ ప్రైవేటు వారికీ అప్పణంగా అప్పజెప్పుతున్న పరిస్థితి దేశంలో నెలకొన్నదని అన్నారు. మధ్య తరగతి ప్రజలు నిత్యావసర వస్తువుల ధరలు చింతపండు, ఉప్పు, నూనె, కారం,పెట్రోల్, డీజిల్ , గ్యాస్ ధరలను విచ్చలవిడిగా పెంచిన పరిస్థితి నెలకొన్నదని అన్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని ప్రజలు ఈ దేశంలో లక్షలలో ఉన్నారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచి పోయినప్పటికీ మూడు పూటల తిండికి, దేశంలో అల్లాడుతున్న పరిస్థితి నేటికీ కొనసాగుతూనే ఉన్నదన్నారు. కూడు, గూడు, గుడ్డకై అనేక మంది కలలు కంటున పరిస్థితి దాపురించిందన్నారు. దేశాన్ని పాలిస్తున్న పాలక వర్గాలు బడా కార్పొరేటు, పెట్టుబడుదారులకు తొత్తులుగా మారి సంపద పెంచే విధంగా వ్యవహరిస్తున్న పరిస్థితి దాపురించింది. గ్యాస్, డీజిల్ నిత్యావసర వస్తావుల ధరల నియంత్రణకు కార్మికులు,ప్రజలు ప్రజాస్వామ్య వాదులు పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. జిల్లా నాయకులు కె.కాశీనాథ్, యాదగిరి, కాలేశ్వర్, సలీం, కిరణ్, జయలక్ష్మి, రాముతోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అఘాయిత్యాలనుఅరికట్టేందుకు సదస్సులు

- షీ టీం పోలీసులు

నారాయణపేటటౌన్ : మహిళలు, చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని షీ టీమ్ పోలీసులు అన్నారు. బుధవారం ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు .. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ప్రజలకు బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా హరాస్మెంట్, పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్, గృహ హింస, షీ టీమ్స్, భరోసా సెంటర్, బాల్య వివాహాలు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ పోలీసులు మాట్లాడుతూ మహిళలపై చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. యుక్తవయసులో ఉన్న తమ పిల్లల దైనందిన కార్యకలాపాలను ఎల్లప్పుడూ గమనిస్తూ ఉండాలని, బాల్య వివాహలను ప్రోత్సహించే తల్లిదండ్రులపై చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు. అమ్మాయిలకు బాల్య వివాహాలు చేయరాదన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా అందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే 1930 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. నారాయణపేట జిల్లా పరిధిలో మహిళల, విద్యార్థుల రక్షణ, భద్రతకు షీ టీమ్స్ పనిచేస్తున్నాయని , ఎలాంటి ఆపద సమయం లోనైనా షీ టీమ్ నంబర్ 8712670398 కి ఫిర్యాదు చేయాలని సూచించారు. పిల్లలు బాగా చదువుకునేలా వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. పోలీసు శాఖ తరపునే కాకుండా ఇతర శాఖల ఆధ్వర్యంలో కూడా ఇకపై నిత్యం ఇలాంటి అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు.ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్స్ 1930,108,100,112 లకు ఫోన్ చేసి పోలీసు, ఇతర శాఖల యంత్రాంగం సేవలు పొందాలని కోరారు. ప్రతి ఒక్కరూ కూడా మహిళలపై, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నిరోధించేందుకు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ పోలీసులు బాలరాజు, సమీనా ,ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.



ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. ఆంజనేయులు
- ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ - ఉండవల్లి

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ఆంజనేయులు డిమాండ్ చేశారు. బుధవారం గద్వాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు మూడు నెలల నుంచి ప్లే స్లిప్పులు ఇవ్వకుండా అధికారులు పనులు చేయిస్తున్నారని అన్నారు. కూలీలకు పని ప్రదేశాల్లో ఎలాంటి సౌకర్యాలు కల్పించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండుటెండలో పని చేస్తున్న టెండ్లు ఏర్పాటు చేయలేదని, మంచినీళ్లు ఇవ్వాలని నిబంధనలు ఉన్న ఎలాంటి వసతులు లేకుండా ఆరోగ్య విషయంలో జాగ్రత్త లేకుండా అధికారులు పనులు చేయిస్తు న్నారన్నారు. ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించని ఎంపీడీవో పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం.. కూలీల హక్కులను కాల రాయడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు కూలి రూ.300లు చెల్లించాలని , పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలి రూ. 600లకు పెంచాలని, ప్రతి ఉపాధి కూలీకి వంద రోజుల పాటు పని కల్పించాలని తదితర డిమా ండ్లతో అధికారికి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపల్లె దేవదాసు , ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

నవ తెలంగాణ - కందనులు

ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి సందర్భంగా క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో నర్సుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ రఘు మాట్లాడుతూ మనిషి చివరి రోజుల్లో కూడా ఎన్నో రకాల ఇబ్బందుల్లో సేవ చేసేటటువంటి గొప్ప గుణం కలిగిన వారు నర్సులని అటువంటి వారిని సన్మానించడం, గౌరవించడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. అందుకే ప్రపంచంలోనే ఒక సేవ కలిగిన గొప్ప వ్యక్తులు నర్సులని ఆయన అభిప్రాయపడ్డారు. క్లాస్మేట్ క్లబ్ ఫౌండర్ వాస రాఘవేందర్ రాష్ట్ర అధ్యక్షురాలు యశోద రెడ్డి జిల్లా అధ్యక్షురాలు భాగ్యమ్మ డివిజన్ అధ్యక్షులు రమణ క్లాస్మేట్ క్లబ్ ప్రతినిధులు రామచందర్ , క్లాస్మేట్ సభ్యులు పాల్గొన్నారు ఆర్ఎంఓ డాక్టర్ అజీమ్ దశరథం హెచ్ ఓ డి డాక్టర్ శేఖర్ డాక్టర్ రోహిత్ డాక్టర్ రాజేష్ నర్సింగ్ సూప డెంట్ లలిం ఇతర నర్సులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీమతి మలిపెద్ది భాగ్యమ్మ మరియు శ్రీపురం కే రాజశేఖర్ సహకారాన్ని అందజేశారు.



వాటర్ ప్లాంట్ ప్రారంభం

నవ తెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండలంలోని చిన్న కొత్తపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు విష్ణువర్ధన్ యాదవ్ నాగర్ కర్నూల్ లో ట్రైవాన్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయగా బుధవారం నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ , అచంపేట్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ తో కలిసి వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు తమ స్వశక్తితో తాము నేర్చుకున్న నైపుణ్యాన్ని ప్రదర్శించి తల్లిదండ్రులకు భారం కాకుండా వారికి చేదోడు వాడడుగా ఉండేందుకు ఏదో ఒక వృత్తిని ఎన్నుకొని ముందుకు సాగాలని యువతకు సూచించారు.



పేదలకు సేవ చేయడమే లక్ష్యం

- కాంగ్రెస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ - ఊరుకొండ

పేద ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు అందించి సేవ చేయడమే జకినాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి , కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డిల లక్ష్యమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం ఊర్కొండ మండల కేంద్రానికి చెందిన నేరళ్లపల్లి గండెమ్మ(55) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న జననేత జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనీల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఊర్కొండ మండల ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డిలు వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షణ సహాయం కింద జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనీల్ రెడ్డి రూ.5వేలు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి రూ. 5వేలు మొత్తం రూ. 10వేలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కంతం యాదయ్య, షబ్బీర్, పోలె చందు, కావాలి ఆంజ నేయులు, వెంకటయ్య, టీజేఏసీ మండల అధ్యక్షుడు ఆలకుంట శంకర్, గుమ్మకొండ ఆశీర్వాదం, బండి అశోక్, ప్రసన్నకుమార్, బండి శ్రీకాంత్, ఆలకుంట నవీన్, గుమ్మకొండ శివ, చందు, రమేష్, ఆలకుంట శీను, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బండ్ల చంద్రశేఖర్ రెడ్డికి ఘనస్వాగతం



ధరూర్ : జోగులాంబ గద్వాల్ జిల్లా నియోజకవర్గం ధరూర్ మండలం కోతులగిద్దె గ్రామంలో పెద్దమ్మ అవ్వ, ఈదమ్మ అవ్వ జాతర సందర్భంగా బండ్ల చంద్రశేఖర్ రెడ్డికి ఘనస్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరి వెంబడి రమేష్ రెడ్డీ, ఆనంద్ రెడ్డి, కృష్ణ రెడ్డి, కోతులగిద్దె గ్రామస్తులు కరెప్ప, శ్రీనివాసరావు, రంగన్న, గోవిందు, విరుబాబు, పీబీ తిమ్మప్ప, .జాన్ రంగస్వామి, ధరూర్ మండల నాయకులు , కోతులగిద్దె గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జెడ్పీచైర్‌పర్సన్

ధరూర్ : గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డి మండలం పాగుంట గ్రామానికి చెందిన ఉరుకుందమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ, ధరూర్ జెడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర రెడ్డితో కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం తరపున అదుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆనంద్ గౌడ్, తిమ్మరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, గోవింద్, మహేష్, అశోక్ రెడ్డి, పరమేశ్, సామి, షాష పాల్గొన్నారు.



నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కోచింగ్‌సెంటర్లపై చర్యలు చేపట్టాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ జిల్లా వ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) బుధవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ శివకుమార్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో గురుకుల నవోదయ కోచింగ్ పేరుతో కొన్ని కోచింగ్ సెంటర్లు నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నాయని అన్నారు వీటిలో కొన్ని కోచింగ్ సెంటర్లు ప్రైవేటుగా వసతి గృహాలు కూడా నడుపుతున్నారని అన్నారు ఈ కోచింగ్ సెంటర్లలో ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాలలను నిర్వహిస్తున్న రీతిలో నడుపుతున్నాయని అన్నారు. ఫీజులు సైతం ఇష్టారీతిలో వసూలు చేస్తున్నారన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని ప్రజలు బయటికి రావద్దని జిల్లా కలెక్టర్ చేసిన సూచనలను సైతం పట్టించుకోకుండా విద్యార్థుల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి ధనార్జన ధ్యేయంగా సమయపాలన లేకుండా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాయని అన్నారు. కొన్ని కోచింగ్ సెంటర్లు గతంలో జిల్లా కేంద్రంలోని కార్పొరేట్ పాఠశాలలతో కుమ్మక్కయి విద్యార్థులు పాఠశాలలకు వెళ్లకున్నా కోచింగ్ సెంటర్లో కోచింగ్ ఒకవైపు నడిపిస్తూ మరోవైపు విద్యా సంవత్సరం పూర్తి చేసినట్లు సర్టిఫికెట్లు ఇచ్చారనే ఆరోపణలపై సైతం సమగ్ర విచారణకు డిమాండ్ చేశారు. ఈ శిక్షణా కేంద్రాలు నిర్వహిస్తున్న ప్రైవేటు వసతి గృహాలలో తనిఖీలు కరువయ్యాయని అన్నారు. కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్న యజమానులు విద్యార్థులకు ఇచ్చే శిక్షణ సమయంపైన విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజులపైన శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయులకు ఇచ్చే వేతనాల పైన శిక్షణ కేంద్రాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపైన ఈ శిక్షణ కేంద్రాలు ఎవరి అనుమతి తీసుకొని ప్రైవేటుగా వసతిగృహాలు నిర్వహిస్తున్నాయనే అంశాలపై విద్యాశాఖ అధికారులు సమగ్ర దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం నడుస్తున్న సందర్భంగానే నిరంతర తరగతుల పేరుతో ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులు తీవ్ర మానసిక సంఘర్షణకు గురవుతుంటారని , వేసవిలో సైతం తరగతులు నిర్వహించడం అంటే విద్యార్థులను శారీరక మానసిక ఒత్తిడికి గురి చేయడమేనని అన్నారు, జిల్లా కేంద్రంలోని భీమ్‌నగర్ తోపాటు జిల్లాలోని వివిధ మండలాల్లో ఎక్కడెక్కడ కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్నారో సమగ్ర దర్యాప్తు చేసి నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న శిక్షణా కేంద్రాల యజమానులపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోతే కలెక్టర్, ఎస్పీల దృష్టికి తీసుకెళ్లి శాఖపరమైన చర్యలకు డిమాండ్ చేస్తామని హెచ్చరించారు.

జాతీయ రహదారి వెలుగని లైట్లు

- కురువ గేరిలో వెలగని వీధిలైట్లు
- పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రం మీదిగా 167వ జాతీయ రహదారి వెళుతున్నది. ఇట్టి జాతీయ రహదారిపై మరికల్ పెట్రోల్ బంక్ సమీపము దగ్గర నుండి కురువ గేరి వరకు సెంట్రల్ లైట్లు వెలగడం లేదు. లైట్లు వెలగకపోవడంతో ఆ ప్రాంతం అంధకారంగా మారింది. ఆ ప్రాంతం నుంచి వెళ్లే ప్రయాణికులు, టీ కొట్టు యజమానులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాహనదారులు, ప్రయాణికులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కురువ గేరి జాతీయ రహదారిపై 4 నెలల నుంచి వీధిలైట్లు వెలగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత జాతీయ రహదారి శాఖ మాత్రం పట్టించుకోవడం లేదు. జాతీయ రహదారి అధికారులు లైట్లు వెలుగని దగ్గర కొత్త లైట్లు వేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడవలసిన బాధ్యత ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

అకాల వర్షాలకు.. గొర్రెల మృతి



మక్తల్ : మఖ్తల్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్త గార్లపల్లిలో అకాల వర్షాలకు ఒక్క రోజు లోనే పాటు రోగం వచ్చి 31 గొర్రెలు మృత్యువాత పడినట్లు గుండు కిష్టప్ప తెలిపారు. దీంతో దాదాపు రూ. 4 లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు